క్లుప్తంగా

నిడదవోలుకు ఆరు ఈ- ఆటోలు



మున్సిపల్ కార్యాలయం వద్ద ఈ -ఆటోలు

నిడదవోలు: రాష్ట్రాన్ని క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. దీనిలో భాగంగా నిడదవోలు మున్సిపాలిటీకి ఆరు ఈ -ఆటోలను కేటాయించారు. పూర్తిగా బ్యాటరీ సాయంతో ఇది పనిచేస్తుంది. పట్టణంలోని వార్డుల్లో ఇంటింటా తిరిగి తడి, పొడి చెత్తను సేకరించిన తరువాత డంపింగ్ యార్డుకు తరలిస్తారు. ఇంధనం ఖర్చు లేకుండా కరెంట్ బ్యాటరీ చార్జింగ్‌తో ఇవి పని చేస్తాయి. రోజుకి మూడు గంటలు బ్యాటరీ చార్జింగ్ పెట్టి వార్డుల్లో చెత్త సేకరణకు ఈఆటోలను వినియోగించనున్నారు. 15 రోజులకు ఒకసారి 24 గంటల పాటు చార్జింగ్ పెట్టాల్సి ఉంది. ఈ ఆటోలను త్వరలో నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు ప్రారంభించనున్నారని మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి తెలిపారు.

డిగ్రీలో ప్రవేశానికి 19 నుంచి దరఖాస్తుల స్వీకరణ

కొవ్వూరు: ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఈనెల 18న ఆన్‌లైన్‌లో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు స్థానిక ఏబీఎస్ అండ్ పీఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌వీ సుబ్బారావు తెలిపారు. ఈనెల 19 నుంచి 24 వరకూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 21 నుంచి 23 వరకూ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలవుతుందన్నారు. కావున ఇంటర్ పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు.

దళితులంతా జగనన్న వైపే

కొవ్వూరు: టీడీపీలోని మాదిగ నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై మంగళవారం అమరావతిలో అవాకులు, చెవాకులు పేలారని వైఎస్సార్ సీపీ దళిత విభాగం నాయకుడు, దండోరా మాజీ జిల్లా అధ్యక్షుడు ముప్పిడి విజయరావు అన్నారు. ముఖ్యమంత్రిపై సత్య దూరమైన ఆరోపణలు గుప్పించడం సమంజసం కాదన్నారు. పోలీసు గణాంకాలను తీసుకుంటే దళితులపై టీడీపీ హయాంలోనే ఎక్కువ దాడులు జరిగాయన్నారు. ఎవరు ఎన్ని ఆరోపణలు చేసినా దళితులందరూ జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు, మహిళల పక్షాన ఉందన్నారు.ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించబోమని విజయరావు హెచ్చరించారు.

150 మంది విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ



కళ్ల జోళ్లు పొందిన గోపాలపురం గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు

గోపాలపురం: మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల, చిట్యాల, గోపాలపురం జెడ్పీ హైస్కూళ్లలోని 150 మంది విద్యార్థులకు బుధవారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. జగనన్న కంటి వెలుగు పరీక్షల్లో భాగంగా లోగడ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షల ఆధారంగా ఇప్పుడు అవసరమైన విద్యార్థులకు కళ్లజోళ్లు అందించామని డాక్టర్ ఎం.చక్రవర్తి వివరించారు. కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ తాళ్లూరి ఉమాదేవి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, సీఆర్పీ కొయ్య నాగరాజు తదితరులు ఉన్నారు.

జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం



తాడిమళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగన్ చిత్ర పటంతో విద్యార్థులు

నిడదవోలు రూరల్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుతోందని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు మానుకొండ చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు తెరిచిన మొదటి రోజే జగనన్న విద్యా కానుకల పంపిణీకి శ్రీకారం చుట్టిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు చెబుతూ ఆయన చిత్ర పటానికి బుధవారం తాడిమళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు క్షీరాభిషేకం చేశారు. పెండ్యాల గ్రామంలో సర్పంచ్ కారింకి అన్నవరం విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదలకు గృహయోగం

- మండలంలో 2054 మందికి ఇళ్లు మంజూరు
- టీడీపీ హయాంలో కేటాయించినవి 1654 మాత్రమే
- వారిలో 164 గృహ లబ్ధిదారులకు అందని బిల్లులు
- నాడు ఇంటి నిర్మాణానికి రూ.1.50 లక్షలు నేడు రూ.1.80 లక్షలు
- జగనన్న కాలనీల్లో పేదల కళ్లల్లో సంతోషం



పెరవలి లే అవుట్‌లో నిర్మాణంలో ఉన్న గృహాలు



కానూరు లేఅవుట్‌లో తుది దశలో ఉన్న గృహాలు

పెరవలి: నిరుపేదల సొంతింటి కలను వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం సాకారం చేస్తోంది. అర్హులందరికీ స్థలాల పంపిణీతో పాటు సొంత స్థలం ఉన్న లబ్ధిదారులకు పక్కా గృహాలు మంజూరు చేస్తోంది. అంతే గాకుండా రూపుదిద్దుకుంటున్న జగనన్న కాలనీలకు యుద్ధప్రాతిపదికన మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. స్థలాల మెరక, రోడ్లు, మంచినీరు, విద్యుత్తు సరఫరా వంటి విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది.

నాడలా.. నేడిలా..

తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న 2014- 2019 కాలంలో పెరవలి మండలంలో కేవలం 1,654 మందికి మాత్రమే పక్కా గృహాలు మంజూరు చేశారు. వాటిలో గృహాలు నిర్మించుకున్న 164 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. ఇక వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తొలి మూడేళ్లలోనే 2,054 మంది పేదలకు ఇళ్లను మంజూరు చేశారు. వారిలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న 1348 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇప్పటికే బిల్లులు చెల్లించింది. అదీగాకుండా గత ప్రభుత్వంలో ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.50 లక్షల చొప్పున ఇస్తే, ప్రస్తుత ప్రభుత్వం రూ.1.80 లక్షల చొప్పున మంజూరు చేస్తోంది. అక్కడితో ఊరుకోకుండా రూపుదిద్దుకుంటున్న కాలనీలకు వెనువెంటనే ప్రాథమిక వసతులు కల్పిస్తోంది.

సబ్సిడీపై నిర్మాణ సామగ్రి

ఇంటి నిర్మాణ సమయంలో పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడరాదనే ఉద్దేశంతో ప్రస్తుత ప్రభుత్వం అన్ని చర్యలూ చేపట్టింది. సిమెంట్, ఇసుక, గుమ్మాలు, కిటీకీలు, అవసరమైన వారికి స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని సబ్సిడీపై అందిస్తోంది. ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు జాప్యం చేయకుండా నిర్మాణాలకు అందించిన మెటీరియల్ వ్యయాన్ని మినహాయించి, మిగతా మొత్తాన్ని మూడు దశల్లో బిల్లులుగా చెల్లిస్తున్నారు.ఇక ఇసుకను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తోంది. గృహ నిర్మాణ లబ్ధిదారుల్లో డ్వాక్రా సభ్యులు ఎవరైనా ఉంటే వారి పేరున స్వల్ప వడ్డీకి ప్రభుత్వమే రూ.40 వేల వరకూ బ్యాంకు రుణాలను కూడా ఇప్పిస్తోంది.

కొత్త గ్రామాల ఏర్పాటు

జగనన్న లే అవుట్లలో రూపుదిద్దుకుంటున్న కాలనీలు చూడముచ్చటగా ఉన్నాయి. ఒక్కో లేఅవుట్‌లో ఇంచుమించు వంద మంది లబ్ధిదారులు గృహాల నిర్మాణాలు జరుగుతుండడంతో కొత్తగా గ్రామాలు ఏర్పాటవుతున్నాయి.

మండలంలో జగనన్న గృహాల నిర్మాణ పురోగతి ఇలా..

మంజూరైన గృహాలు	2054
పునాదుల దశలో ఉన్నవి	174
గోడల వరకూ పూర్తయినవి	69
శ్లాబ్ వరకూ పూర్తయినవి	48
పూర్తయిన గృహాలు	1348
నిర్మాణం చేపట్టాల్సినవి	415

ఇంతటి సంక్షేమం నభూతో.. న భవిష్యతి



పేదలకు స్థలాల కేటాయింపు, ఇళ్ల నిర్మాణాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో కొత్త గ్రామాల రూపకల్పనకు సృష్టికర్త అయ్యారు. ఇంతటి సంక్షేమం మరే ప్రభుత్వంలోనూ జరగలేదు, భవిష్యత్తులో జరగదు కూడా. జగనన్న కాలనీల్లో లబ్ధిదారులతో త్వరతగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కూడా చర్యలు తీసుకుంటున్నాం. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే బిల్లులు విడుదల చేయిస్తున్నాం. ఇంతటి సంక్షేమం అందిస్తున్న ప్రభుత్వంలో నేను భాగస్వామిని కావడం ఎంతో ఆనందంగా ఉంది.

–జి శ్రీనివాస్ నాయుడు ఎమ్మెల్యే నిడదవోలు

నెరవేరిన సొంతింటి కల



ఇంతకాలం అద్దె ఇళ్లలో కాలక్షేపం చేశాం.జగన్ ప్రభుత్వం వచ్చాన సొంత ఇల్లు కట్టుకున్నాం. ఇప్పుడు సొంతింటిలో నివాసం ఎంతో ఆనందంగా ఉంది. ఎంతోకాలంగా ఎదురు చూసిన కల నెరవేరింది.

– వై రామదుర్గ, లబ్ధిదారు, తీపర్రు

ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యమా అని తొలుత ఇంటి స్థలం వచ్చింది. స్థలంతో పాటు తర్వాత పక్కా గృహం కూడా మంజూరైంది. దాదాపు పదేళ్లుగా అద్దె ఇళ్లలో నివశిస్తున్నాం. ఇప్పటికైనా సొంతిల్లు రావడం సంతోషదాయకం.

– గెద్దం జ్యోతి లబ్ధిదారు, ముక్కామల

వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం



దారవరంలో వలంటీర్లను సత్కరిస్తున్న హోం మంత్రి తానేటి వనిత

- మంత్రి తానేటి వనిత
- దారవరంలో పలువురు వలంటీర్లకు సత్కారం

చాగల్లు: వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. మండలంలోని దారవరం గ్రామంలో బుధవారం మంత్రి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ సచివాలయం వద్ద వలంటీర్లను శాలువాలు, పూలమాలలతో మంత్రి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ ఎలాంటి సిఫార్సులకు, అవినీతికి తావు లేకుండా అర్హులందరినీ సంక్షేమ పథకాలకు గుర్తించడంతో పాటు వారి ముంగిటకే పథకాలను చేరవేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను తీసుకు వచ్చారన్నారు. వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంధానకర్తలన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా గ్రామ సచివాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులతో వలంటీర్లు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం వైఎస్సార్ సీపీ దారవరం నాయకుడు వుండవల్లి వెంకటేశ్వరరావు తల్లి సూర్యకాంతం ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇటీవల వీచిన ఈదురుగాలులకు ఇంటిని కోల్పోయిన గ్రామంలోని జంగం నాగమనికి రూ.10 వేల నగదు, నిత్యావసర వస్తువులను మంత్రి వనిత అందజేశారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ మద్దుకూరి రవిప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు లకంసాని సూర్యప్రకాశరావు, ఎంపీటీసీ సభ్యురాలు ఊబా భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కట్టా వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బి.రాంప్రసాద్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా ప్రమాదంపై హోం మంత్రి దిగ్భ్రాంతి



తానేటి వనిత, హోమ్ మంత్రి

కొవ్వూరు: ఏలూరు జిల్లా టి.నరసాపురానికి చెందిన మూడు కుటుంబాలు ట్రక్కు ఆటోలో భద్రాచలం రాములోరి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా సంభవించిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం సంభవించిన ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం పాలవగా, పలువురు గాయపడ్డారు.తెలంగాణ రాష్ట్రం పరిధిలో బూర్గంపాడు రెవెన్యూ పరిధిలోని కిన్నెరసాని వాగులో ఆ ట్రక్కు ఆటో బోల్తా పడింది. ఈ ఘటనపై తెలంగాణ అధికారులను సమన్వయం చేసుకుని బాధితులకు సత్వరం వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని మంత్రి కొవ్వూరులో చెప్పారు. ఈ ప్రమాదంలో పిల్లలు, ఇద్దరు పెద్దలు మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుక్కునూరు మండలం వేలేరు బ్రిడ్జిపై నుంచి ట్రక్ ఆటో కిన్నెరసాని వాగులో పడడంతో ఈ ప్రమాదం సంభవించిందన్నారు.

రికార్డుల్లో ఎలాంటి మార్పు జరగలేదు

- రెవెన్యూ వర్గాల వెల్లడి
- సిబ్బందిని ప్రశ్నించిన జేసీ, ఆర్డీవోలు

సాక్షి ఇంపాక్ట్

నల్లజర్ల: ఆస్తి కోసం దురాగతం పేరిట 'సాక్షి' లో బుధవారం వార్త ప్రచురితం కావడంతో రెవెన్యూ వర్గాల్లో కదలిక వచ్చింది. ఈ వివాదంతో సంబంధం ఉన్న ఆవపాడు, ప్రకాశరావుపాలెం వీఆర్వోలను, నల్లజర్ల ఆర్‌ఐను కొవ్వూరులోని ఆర్డీవో, రాజమహేంద్రవరంలలోని జాయింట్ కలెక్టర్ కార్యాలయాలకు పిలిపించి స్టేట్‌మెంట్లు రికార్డు చేసినట్టు చెబుతున్నారు. రెండేళ్లుగా ఈ వివాదాస్పద భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఎలాంటి మార్పు జరగలేదని కేవలం దర్యాప్తు మాత్రమే జరుగుతోందని వారు వెల్లడించినట్టు తెలిసింది. తాతిన అమ్మాజీ అనే ఆమె చనిపోయినట్టు ఎక్కడా సర్టిఫికెట్లు ఇవ్వలేదని గ్రామ పెద్దలు ఇచ్చిన సమాచారాన్ని రికార్డు చేశామే తప్ప ఎక్కడ ధ్రువీకరణ పత్రం ఇవ్వలేదని వారు వివరణ ఇచ్చారు. ఈ విషయంలో ఇరువర్గాలు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలనలో ఉండగానే రెవెన్యూ వర్గాలు తప్పు చేశాయనడం తగదని రెవెన్యూ వర్గాలు వెల్లడించాయి. పలు సందర్భాలలో రెవెన్యూ వారు పిటిషన్లు విచారణకు అమ్మాజీ అనే ఆమెకు సమాచారం ఇచ్చినప్పటికీ ఆమె అందుబాటులో లేదన్నారు. దీంతో ఫైనల్ రిపోర్టు ఇవ్వలేదన్నారు. ఫైనల్ రిపోర్టు ఇవ్వకుండానే రెవెన్యూ వర్గాలు తప్పు చేశాయని ముద్ర వేయడం తగదన్నారు.

కుసులూరి కుటుంబానికి తలారి పరామర్శ

దేవరపల్లి: దేవరపల్లి మండల త్యాజంపూడి మాజీ సర్పంచ్ అక్కిన బాపిరాజు భార్య, ప్రస్తుత ఉప సర్పంచ్ కుసులూరి వెంకట సతీష్ అమ్మమ్మ వీరరాఘవమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. వెంకట సతీష్ కుటుంబ సభ్యులను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ పరామర్శించారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తలారి శంకుస్థాపన



దేవరపల్లిలో షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: మండలంలోని రామన్నపాలెం, దేవరపల్లి గ్రామాల్లో చేపట్టే పలు అభివృద్ధి పనులకు బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు శంకుస్థాపన చేశారు. రామన్నపాలెం జెడ్పీ హైస్కూలు ప్రాంగణంలో రూ.38 లక్షలతో నిర్మించే మూడు అదనపు తరగతి గదుల భవనానికి ఎమ్మెల్యే తలారి శంకుస్థాపన చేశారు. అలాగే దేవరపల్లి బస్టాండ్ వద్ద పంచాయతీ, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.35 లక్షలతో నిర్మించే 12 గదుల షాపింగ్ కాంప్లెక్స్ భవనానికి కూడా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ బస్టాండ్ నిర్మాణంలో భాగంగా టీడీపీ ప్రభుత్వంలో దుకాణాలను తొలగించారన్నారు. అయితే బాధితులకు ఎక్కడా స్థలం కేటాయించక పోవడంతో వ్యాపారాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో బస్టాండ్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చినట్టు ఆయన చెప్పారు. అప్పట్లో దుకాణాలు కోల్పోయిన లబ్ధిదారులకు 12 షాపులను నిర్మిస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, పార్టీ మండల ఉపాధ్యక్షులు కామిశెట్టి దుర్గారావు పాల్గొన్నారు. రామన్నపాలెం కార్యక్రమంలో సర్పంచ్ కూచపూడి బుల్లారావు, మాజీ సర్పంచ్ కూచిపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం భూమిని పరిశీలించిన డీసీ



అనంతపల్లిలోని ధర్మతోపు దేవస్థానం భూమిని పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ విజయరాజు

నల్లజర్ల: అనంతపల్లి గ్రామంలోని ధర్మతోపు దేవస్థానం భూమిని దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎం.విజయరాజు బుధవారం సాయంత్రం పరిశీలించారు. రోడ్డు పక్కనే ఉన్న ఈ భూమిలో అనుమతులు పొందకుండా గతంలో టెలిఫోన్ భవనం, సత్యసాయి వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలు చేపట్టారు. ఈ కట్టడాలపై తర్వాత దేవదాయ శాఖ కోర్టుకు వెళ్లింది. ఆ వివాదం ప్రస్తుతం కోర్టులో నడుస్తోంది. అంతేగాకుండా ఈ స్థలం సరిహద్దుపై కూడా వివాదం ఉంది. వాటిని పరిశీలించడానికి, ఇక్కడున్న 1.46 ఎకరాల భూమికి ఏవిధంగా రక్షణ కల్పించాలన్న విషయంపై స్థానికులతో విజయరాజు చర్చించారు. ఇక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని కొందరు, కొంత భూమిని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి కేటాయించాలని మరికొందరు సూచించారు. అనంతరం ఆయన మదన గోపాలస్వామి, వేగి లింగేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి పూజులు చేశారు. ఆయన వెంట స్థానిక శివాలయం చైర్మన్ చిక్కాల నాగేశ్వరరావు, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సృజన్, ఈఓ మద్దిరాల శరణ్య ఉన్నారు.

బంగారుకొండ పథకానికి ఆర్థిక సాయం

తాళ్లపూడి: దాతల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బంగారుకొండ పథకానికి మానవత స్వచ్ఛంద సంస్థ మండల శాఖ రూ.12 వేల ఆర్థిక సాయం చేసింది. ఈ మొత్తాన్ని ఆ సంస్థ మండల శాఖ అధ్యక్షుడు జె. వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బుధవారం కొవ్వూరు సీడీపీవో జి మమ్మీకి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భాగ్యకుమారి, భానుమతి, మానవత సంస్థ కార్యదర్శి సాయన సుబ్బారావు, గుప్త తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

ద్వారకాతిరుమల: మండలంలోని మద్దులగూడెంలో విద్యుత్ షాక్‌తో ఒక యువకుడు బుధవారం మృతి చెందాడు. ఎస్సై టి.సుధీర్ కథనం ప్రకారం, నల్లజర్ల మండలం సుభద్రపాలెంకు చెందిన కొరపాటి నరేంద్ర (19) అనే యువకుడుఆ పెళ్లిళ్లు, ఫంక్షన్లకు స్టేజ్ డెకరేషన్ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే మద్దులగూడెంలో పైడిముక్కల శ్రీను కుమార్తె ఫంక్షన్ నిమిత్తం ఇంటి వద్ద స్టేజ్ నిర్మిస్తున్నాడు. ఆ సమయంలో తన చేతిలో ఉన్న ఐరన్ పైప్ పైనున్న 33 కేవీ విద్యుత్ వైర్లకు తగిలింది. దాంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై నరేంద్ర కుప్పకూలి పడిపోయాడు. స్థానికులు హుటాహుటిన అతడిని జంగారెడ్డిగూడెం ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. దీనిపై మృతుడి తండ్రి కొరపాటి కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

సిలిండర్ నుంచి గ్యాస్ లీకై మంటలు

పెరవలి: మండలంలోని ముక్కామల గ్రామానికి చెందిన అక్కిన సత్యవతి ఇంట్లో బుధవారం గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం నుంచి సల్ప గాయాలతో సత్యవతి బయట పడింది. వివరాలిలా ఉన్నాయి. సాయంత్రం వంట చేయటానికి సత్యవతి గ్యాస్ పొయ్యి వెలిగించారు. అప్పటికే గ్యాస్ సిలిండర్ లీకై ఉండడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే ఆమె అప్రమత్తమై అక్కడి నుంచి బయట పడ్డారు. మంటలు అంటుకోవడంతో తనకు స్వల్ప గాయాలయ్యాయని ఆమె తెలిపారు. సమాచారం అందుకున్న తణుకు అగ్ని మాపక కేంద్రం సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసి గ్యాస్ బండ పేలకుండా చేశారు.

బాలకార్మిక వ్యతిరేక మాస పోస్టర్ల ఆవిష్కరణ

కొవ్వూరు: ఏపీ ప్రో చైల్డ్ గ్రూపు, గోదావరి చైల్డ్ రైట్స్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక మాసం పోస్టర్లను రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత బుధవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించి బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో టి.మార్టిన్ సుధాకర్, జాహ్నవి, ఉదయ్, గిరీష్, వైఎస్సార్ సీపీ మండలశాఖ పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొవ్వూరులో జగనన్న ఆణిముత్యాలు

కొవ్వూరు: జగనన్న ఆణిముత్యాలు పథకం కొవ్వూరు నియోజకవర్గ స్థాయి కార్యక్రమం గురువారం ఉదయం పట్టణంలోని మునిసిపల్ హైస్కూలు ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు ఎంఈవో జె.కెంపురత్నం తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్టు ఆమె తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఇంటర్, పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారాలు, నగదు పారితోషికాలు అందించనున్నట్లు ఎంఈవో తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

పైడిమెట్ట ఎత్తిపోతల నుంచి నీరు విడుదల



పైడిమెట్ట ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేస్తున్న అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు

తాళ్లపూడి: పైడిమెట్ట ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతులు సకాలంలో నీటి తీరువా బకాయిలను చెల్లించి ఈ పథకం నిర్వహణ సక్రమంగా సాగేలా సహకరించాలని ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు కోరారు. మండలంలోని ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఖరీఫ్ సాగుకు బుధవారం గోదావరి నీటిని విడుదల చేశారు. కాకర్ల వెంకటేశ్వరరావు తొలుత పూజలు నిర్వహించి మోటార్ స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 3696 ఎకరాలకు నీరు అందుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా నీటి తీరువా బకాయిలు వసూలు కాకున్నా రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఖరీఫ్‌కు నీటిని విడుదల చేశామన్నారు. కార్యక్రమంలో అన్నదేవరపేట సొసైటీ అధ్యక్షుడు పోశిన శ్రీకృష్ణదేవరాయలు, డైరెక్టర్ ఇంజరపు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యా కానుక కిట్ల అందజేత



ఐ.పంగిడిలో కిట్లు అందిస్తున్న వైస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, చొటుపల్లి వీరన్న, సర్పంచ్ నాగార్జున

కొవ్వూరు: ఐ.పంగిడి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో బుధవారం జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వీరమళ్ల నారాయుడు, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చొటుపల్లి వీరన్న, సర్పంచ్ గోశాల నాగర్జున, ఎంపీటీసీ సభ్యురాలు కోనాల భవాని చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. హెచ్‌ఎం రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ డిపోలో వరి విత్తనాలు

నల్లజర్ల: నల్లజర్ల, పోతవరం డీసీఎంఎస్ డిపోలలో ఖరీఫ్ వరి విత్తనాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని ఆడిపో మేనేజరు బి.నతానియేలు బుధవారం తెలిపారు. పీఎల్-110, బీపీటీ- 5204, సంపదవర్ణ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు.